


# సూర్య

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

గురువారం 27 ఫిబ్రవరి 2025


## మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

◆ అమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

◆ మూడు రోజుల ఉత్సవాలకు శ్రీకారం. ◆ ఏడుపాయల వన దుర్గమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగేలా ఏర్పాట్లను చేశామని వెల్లడించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంజీరా నది తీరాన వెలిసిన ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ అమ్మవారిని బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దర్శించుకున్నారు. దేవాలయం కు చేరుకున్న మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది అతిధి మర్యాదలతో అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. సాంప్రదాయ బద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.

మిగతా 4లో

## వట్ పల్లి వెంకట కాజా ఆశ్రమంలో చాదర్ సమర్పించిన రాష్ట్ర ఆరోగ్య, శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్, మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన వట్టిపల్లి కేంద్రంలో వెలసిన ఆధ్యాత్మిక ఆశ్రమం, శ్రీ వెంకట కాజా ఆశ్రమము ,లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ,చాదర్ ,సమర్పించినారు .మంత్రి కి ఆశ్రమ పీఠాధిపతి , శిష్య బృందము అందరు కలిసి స్వాగతం పలికినారు .ప్రత్యేక పూజలు నిర్వహించి నారు.మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించే ఉత్సవాలకు భక్తులు సహకరించాలని కోరినారు. ఉత్సవాలను వచ్చే భక్తులకు చక్కటి వసతులను కల్పించాలన్నారు. పోలీసు శాఖ వారు ట్రాఫిక్ జమ్ కాకుండా చూడాలని, ఎలాంటి అలజడులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని సుచించారు ఆరోగ్య శాఖ వారు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినారు .ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినందుకు ప్రజలు ధన్యవాదములు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో, మండల నాయకులు, కార్యకర్తలు, భక్తులు ప్రజలు, పాల్గొన్నారు.






## ఎల్లలు దాటేలా ఏడుపాయల జాతర



ప్రభుత్వం నుంచి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి

### : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 8లో

# ఘనంగా మల్లికార్జున స్వామి కి బండ్ల ఊరేగింపు

మర్కుక్ మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల పరిధిలోని నర్సన్న పేట శివారులో గల మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సన్న పేట యాదవ సంఘం ఆధ్వర్యంలో నరసన్నపేట చేబార్తి గ్రామాల ఎడ్ల బండ్లు ట్రాక్టర్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఉదయం నుంచి అధిక సంఖ్యలో జనం మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. నేడు 27 న గురువారం: మల్లన్న స్వామి కళ్యాణం అగ్గి గుండాలు తొక్కుట నిర్వహించనున్నారు. అనంతపురం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, యాదవ సంఘం అధ్యక్షుడు పెద్ద గొల్ల నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్ మాధవి




రాజిరెడ్డి బాలయ్య, వెంకటేష్, నరసన్నపేట గ్రామ యాదవ సంఘం కుల పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆడబిడ్డల పెళ్లిలకు పుస్తెమెట్టల పంపిణీ

## ఇప్పటి వరకు 31 జంటలకు పంపిణీ

### ఆయిల్ రెడ్డి నాగరాణి నరసింహారెడ్డి




కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన ఆయిల్ రెడ్డి నాగరాణి నరసింహారెడ్డి దంపతులు ఐదు సంవత్సరాల నుండి మల్లేపల్లి గ్రామంలోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఉచితంగా పుస్తె మెట్టెల పంపిణీ స్వయంగా ఇంటికి వెళ్లి నూతన వధువు కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తమ వంతుగా ఎంతో కొంత ఆర్థికంగా సాయం చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు .

# మార్మోగిన శివనామస్మరణం



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతి శివాలయాల్లో శివనామ స్మరణం తో ఆలయాలు మార్మోగాయి. మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో ని అన్నపూర్ణ సహిత విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం భక్తులు శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేణుగోపాల చారి మాట్లాడుతూ అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర ఆలయం దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సంతోషంగా ఉండాలని కోరారు. అదేవిధంగా ప్రతి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహిస్తామన్నారు. అలాగే స్వామివారి ఆలయంలో భక్తులు భజన కార్యక్రమాలతో మారుమోగిందన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి పండగ

## శివ నామస్మరణలతో మారుమోగిన శివాలయాలు



అందోల్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పండగ పురస్కరించుకొని బుధవారం సాయంత్రం జోగిపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం, శ్రీ జోగినాథ స్వామి ఆలయం, అందోల్ గ్రామంలోని పురాతనమైన శివలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణంలో శివనామ స్మరణలతో మారుమోగాయి. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ముస్లిం సోదరులు మహాశివరాత్రి పండుగ సందర్భంగా వార్డులోని ప్రజలకు పండ్లను పంపిణీ చేసారు .

# బొల్లారంలో భక్తిశ్రద్ధలతో శివరాత్రి వేడుకలు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో మహాశివరాత్రి వేడుకలను మున్సిపల్ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో శివాలయాలను దర్శించుకుని తరించారు. శ్రీరామ్ నగర్ లోని బసవ లింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన లింగానికి, అదేవిధంగా కేబీఆర్ కాలనీలోని భవాని శంకర్ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలకు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో భక్తుల క్యూలైన్లు మొదలయ్యాయి. మహాశివుడిని ధ్యానిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. శివ నామస్మరం తో ఆలయాలు మార్మోగిపోయాయి. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ప్రశాంతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



# వీరభద్ర ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు



సంగారెడ్డి మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో ఉన్న వీరభద్ర దేవాలయానికి భక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షుడు వెన్న చక్రేశ్వర్ మాట్లాడుతూ విశిష్ట శివలింగానికి అభిషేకం చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు నేడు అమావాస్య సందర్భంగా సాయంత్రం ఏడు గంటలకు స్వామివారి పల్లకి సేవ అలాగే అన్న ప్రసాదము వితరణ చేయబడును అని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ సందర్భంగా వీరభద్ర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రాదం పంపిణీ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా శివలింగాన్ని దర్శించుకుంటే అపారమైన పుణ్యం లభిస్తుందని శివ పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ప్రసాది రవిశంకర్ పిఎస్ కుమార్ సంగమేశ్వర్ మనోహర్ గోవిరన్న ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సృష్టి లయకారుడు శంకరుడు ప్రతి ఒక్కరిపై ఆయన దీవెనలు ఉండాలి

## : నీలం మధు ముదిరాజ్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...సంగారెడ్డి, ఫసల్వాది: సృష్టి లయకారుడైన శంకరుడి దీవెనలతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం ఫసల్వాది గ్రామంలో బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతిగారి ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమంలో ఆయన సతీసమేతంగా పాల్గొని శివదర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాశివరాత్రి పవిత్రమైన పర్వదినమని, శివపార్వతుల కల్యాణం జరిగిన శుభతిథి ఇదని పేర్కొన్నారు. శివుడు అర్ధనారీశ్వర తత్త్వాన్ని సూచించే దైవమని, ఆయనను ఆరాధిస్తే సకల సమస్యలు పరిష్కరమవుతాయన్నారు. కోటి రుద్రాక్ష లింగార్చన కార్యక్రమం ద్వారా భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యం పెంచేందుకు కృషి చేస్తున్న మహేశ్వర సిద్ధాంతిగారి సేవలను ఆయన ప్రశంసించారు. శివరాత్రి రోజున శివపార్వతుల కల్యాణంలో పాల్గొంటే, పాపాలకు ప్రాయశ్చిత్తం లభించి కోటి జన్మల పుణ్యం దక్కుతుందనే నమ్మకాన్ని ప్రజలు కలిగి ఉన్నారని ఆయన



తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు, వివిధ సంఘాల ప్రతినిధులు, శివభక్తులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి సందర్భంగా వీరభద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లో మహాశివరాత్రి సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు ప్రతి సంవత్సరం శివరాత్రి సందర్భంగా స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ పూజలో కొల్చారం గ్రామం లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై స్వామివారి సన్నిధిలో మహాశివరాత్రి ఒక్కపొద్దు ఉన్న భక్తులు ఆలయంలో తమ దీక్షను విడిచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఆలయ కమిటీ భక్తులకు పండ్లు ఫలహారాలను అందించారు ఈ కార్యక్రమంలో కొల్చారం గ్రామస్తులు ఆలయ కమిటీ మరియు భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



# అంగడికిష్టపూర్లో గణపతి పూజతో ప్రారంభమైన ఉమామహేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు



మర్కుక్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలో ఉమామహేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ఆలయ ధర్మకర్త పూజారి గుండంభట్ల వెంకట నరసింహ శర్మ మంత్రోత్సరణ మధ్య ఉ ఎం 10.00 గం.లకు గణపతి పూజ తో ప్రారంభమై పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణము, అంకురార్పణ, రక్షాబంధనము, ఋత్విక్ వరణము.సా ఎం 4.00 గం.ల నుండి సామూహిక రుద్రాభిషేకములు, రా.ఎం 7.30 గం.లకు నందివాహన సేవ, హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో మొదటి రోజు కార్యక్రమాలు ముగి సాయి. అనంతరం సమయానుకూలంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గ్రామ మాజీ సర్పంచ్ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, ఉత్సవాల కమిటీ సభ్యులు దుద్దెడ నర్సింలు గౌడ్, మహేందర్ రెడ్డి, కుమ్మరి లక్ష్మణ్, లింగని రాములు గ్రామ పెద్దలు ఉమామహేశ్వర భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు శివనామ స్మరణతో మార్మోగిన కొప్పల్ దేవాలయం



పెద్ద శంకరంపేట.. మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది.. పేటలోని శివాలయం.. గురుపాదుగుట్ట శివాలయం.. గొట్టుముక్కల లోని ఆత్మ లింగేశ్వర స్వామి శివాలయం.. టెన్కటిలోని కాశీ విశ్వేశ్వర దేవాలయం.. తిరుమలాపూర్ లో జ్యోతిర్లింగాల దేవాలయం.. తదితర ఆలయాలలో భక్తులు ఉదయం నుండే పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కొప్పల్ ఆలయంలో 41 రోజులపాటు దీక్షలు చేపట్టిన శివ స్వాములు దీక్షలను విరమించారు.. కొప్పల్ ఆలయానికి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గ్రామాలతో పాటు టేక్మాల్ పాపన్నపేట్ అల్లాదుర్గం రేగోడు కల్హేర్ తదితర మండలం నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. పేట ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు చేపట్టారు.

# పిటి,వెంకటాపూర్ శివాలయన్ని దర్శించుకున్న ప్రతాపరెడ్డి



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదిరాన్ని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల పరిధిలోని పిటి,వెంకటాపూర్ గ్రామ శివారులోగల శివాలయంలో బుధవారం గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,పార్టీ నాయకులతో కలిసి శివయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలతో పాటు శివయ్యకు అభిషేకం చేశారు.ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.మహా శివరాత్రి శివయ్య ఒక్కపొద్దు ఉపవాసంతో పూజలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేర్తాయని భక్తుల నమ్మకం మహాశివరాత్రి ఎంతో పవిత్రమైందని స్వామివారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్లు కనకయ్య,లావణ్య మల్లేశం,సీనియర్ నాయకులు లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## *- శైవ మందిరాలకు పోటెత్తిన భక్తులు*





రామాయంపేట మేజర్ న్యూస్ : బుధవారం నాడు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామాయంపేట మండలంలో ఉన్న శైవ క్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు శివాలయానికి వెళ్లి- భక్తి శ్రద్ధలతో శివునికి అభిషేకాలను నిర్వహించారు. హర హర మహాదేవ.. శంభో శంకర.. అంటూ భక్తులు చేసిన నినాదాలతో దేవాలయాలు మారుమోగిపోయాయి. రామయంపేట మండలం లోని అన్ని గ్రామాల్లో ఉన్న శివాలయాల్లోకి భక్తులు, ప్రజలు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. రామాయంపేట పట్టణంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర దేవాలయం,(సీతయ్య గుడి) నగరేశ్వర దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, శాంతమ్మ గుడి, ఇంకా పలు దేవాలయాలకు భక్తులు వెళ్లి అభిషేకం నిర్వహించి, ఉపవాస దీక్ష లు విరమించారు.

# అంతా శివోహం... భక్తి శ్రద్ధలతో మహాశివరాత్రి పండగ



కౌడిపల్లి మేజర్ న్యూస్: శివరాత్రి పండగను పురసకరించుకుని బుదవారం నాడు కౌడిపల్లి మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాలలో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండి భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉండి సాయంత్రం స్వామి వారిని దర్శించుకునీ ఉపవాసం వదిలి స్వామి వారి కృపాకటాక్షలు పొందారు. మండల కేంద్రంలోని మల్లన్న స్వామి ఆలయం మరియు రామాలయంలో భక్తులు అభిసేకాలు నిర్వహించారు.

# కిటకిటలాడిన శివాలయాలు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయ శివపంచాయతీన ఆలయంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో లింగాభిషేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస శివరాత్రి పర్వదినమున ఆలయంలో అభిషేకం ఆంజనేయ స్వామికి చందనాభిషేకం కార్యక్రమాలు నిర్వహించామని ఈ శివరాత్రి రోజున ఉదయాన్నే భక్తులు శివ నామస్మరణతో ఆలయాలను దర్శించుకుని ఉపవాస జాగరణ చేపడతారన్నారు. సాయంకాల సమయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు శివాలయంలో ఆ పరమశివుడిని దర్శించుకుని పండ్లపలహారాలు స్వామివారికి నైవేద్యంగా ప్రసాదించి ఉపవాస దీక్షను విరమించుకుంటారు. ఆ బోలాశంకరుని కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లన్న మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.ఆ స్వామివారి కృపతో గ్రామ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంకాల సమయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడుపాయల వనదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏడుపాయల వన దుర్గమ్మ దేవాలయం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే ఉత్సవాలను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. జిల్లాకు చెందిన వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యం కోసం తాత్కాలిక ఆసుపత్రి తో పాటు 10 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 25 మంది డాక్టర్లు, 256 మంది సిబ్బంది , అత్యవసర పరిస్థితిలో సేవలు అందించేందుకు నాలుగు అంబులెన్స్ లను సిద్ధంగా ఉంచామన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, శాంతి సౌభాగ్యాలతో జీవించాలని అమ్మవారిని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరుకున్నారు.



# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి..
# పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరును పరిశీలించిన కలెక్టర్

**● మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎన్నికల అధికారి & జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: మెదక్ జిల్లా పరిధిలో మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి & కలెక్టర్ రాహు రాజ్ తెలిపారు. పోలింగ్ 27.02.2025 (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న నేపథ్యం లో. .బుధవారం (26.02.2025) రోజున ఐడిఓసి , మెదక్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి..పోలింగ్ సిబ్బంది (పిఓఎస్, ఏపీఓఎస్, ఓపిఓఎస్, మైక్రో అబ్జర్వర్ ) ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని అందుకొని, వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలివెళ్లారు.ఈ ప్రక్రియని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయం గా పరిశీలించారు.



**పోలింగ్ ప్రక్రియపై కలెక్టర్ సూచనలు:**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, “ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామన్నారు .టీచర్స్ కాన్స్టెన్సీ21 పోలింగ్ కేంద్రాలు, గ్రాడ్యుయేట్ -22 పోలింగ్ కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయన్నారు.పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులను నిర్వర్తించాలన్నారు.ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా పాటించాలని” అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోని ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన ఆయన, తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు వంటి





అన్ని వసతులు సమర్ధంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

**ఎన్నికల నిర్వహణకు చేపట్టిన చర్యలు:**

ఉపాధ్యాయ ఓటర్స్ -1347,గ్రాడ్యుయేట్ ఓటర్స్-12472
ఓటర్స్ తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు
ఉపాధ్యాయ పట్టభద్రుల పోలింగ్ సిబ్బంది మొత్తం సిబ్బంది.
నియామకం: 43 మంది పిఓఎస్ , 43 మంది ఏపీఓఎస్ , 86 మంది ఓపిఓఎస్ , 22 మంది మైక్రో అబ్జర్వర్లు రూట్ ప్లాన్: ప్రతి మూడు పోలింగ్ స్టేషన్స్ కు ఒక రూట్ చొప్పున 08 రూట్లు ఏర్పాటు
సెక్టోరియల్ అధికారులు: 08 మంది నియామకం
సమగ్ర మౌలిక సదుపాయాల ఏర్పాటు: తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మూత్రశాలలు, సీసీ కెమెరాలు & వెబ్ కాస్టింగ్: అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు.

**పోలింగ్ సిబ్బందికి ప్రత్యేక మార్గదర్శకాలు:** పోలింగ్ సామగ్రి సరైన విధంగా అందిందా అనే విషయాన్ని చెక్లిస్ట్ ఆ ద,ా ం ం గా ధృవీకరించాలి. బ్యాలెట్ పద్ధతి ప్రకారం పోలింగ్ నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ఓటింగ్ కేంద్రాలకు బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బంది తరలింపునకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు. పోలింగ్ సామగ్రి తరలింపు సమయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత అధికారులను వెంటనే సమాచారం అందించాలి. జిల్లాలో మొత్తం 22 గ్రాడ్యుయేట్స్, 21 టీచర్స్ కాన్స్టెన్సీ పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తదుపరి నేరుగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ కరీంనగర్ కు వెబ్ కాస్టింగ్ పోలింగ్



సిబ్బందితోపాటు బ్యాలెట్ బాక్సులు తో చేరుకొని సంబంధిత అధికారులకు బ్యాలెట్ బాక్సులు అందజేయగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ నగేష్ , అడిషనల్ ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు తూప్రాన్ జయచంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి , డీఈఓ రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపిన ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి





అమీన్ పూర్ మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో- బుధవారం పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా వీరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తామని ఆయన తెలిపారు, మహాశివరాత్రి సందర్భంగా నగరానికి ఆనుకొని ఉన్నటువంటి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి అనేకమంది భక్తులు తెల్లవారుజాము నుండి పోటెత్తారు, సంగారెడ్డి పటాన్చెరు నియోజకవర్గం మెదక్ తదితర గ్రామాల నుండి అనేకమంది భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు, ఆ భగవంతుడు అందరిని చల్లగా చూడాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ చైర్మన్ తులసి రెడ్డి, ఆలయ ఈవో శశిధర్ గుప్తా, వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా... ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కొప్పల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే దంపతులు**



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.. బుధవారం మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని స్వయంభు లింగంగా వెలసిన కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొపోల్ ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని.. కొప్పల్ దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభం చేసి బీటీ రోడ్డు పనులు పూర్తి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు పద్మ బాపిరాజు . రాయిని మధు. రాజశేఖర్ రెడ్డి .శంకరయ్య.. సీతారామారావు. నాయకులు నారా గౌడ్ దాచ సంగమేశ్వర్ సుభాష్ గౌడ్. రాజేందర్ గౌడ్ పెరుమాండ్లు గౌడ్.. సాయి రెడ్డి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

✦ వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్లు ✦ సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు. ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం




నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీబీ స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళ్లు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు. 'స్త్రీవాద అభ్యాసంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమనికలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాలపై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను



ప్రస్తావిస్తారు. ఢాక్టర్ జోజ్ ధేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల



విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించి, కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు. గొప్ప చర్చలు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థవంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశాలలో హైదరాబాద్, ఢిల్లీ, మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవిద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక, ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేస్తారు.

# కురుమలు అన్ని రంగాల్లో ముందుండాలి

- ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
- కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సిద్ధులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత– వెంకన్న, సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్ణ శ్రీశైలం, కామల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి– సత్యనారాయణ, గౌండ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కడారి నవీన్, రాజు, మల్లేశం, మండల నాయకులు పాల్గొన్నారు.

# గీతంలో అనువాదం పై జాతీయ కార్యాశాల..

వక్తలు గా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్లు సమావేశంలో పాల్గొన్నారు



పటాన్ చేరు మేజర్ న్యూస్ : గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్ల ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో అనువాదం చరిత్ర తేడాలు పునరుద్ధరణలు అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతియ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోష్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ రంగంలోని ప్రముఖ పండితులు నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి– ఉమా– ఎం శ్రీధర్, మధురై కామరాజు ,విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జయ బాలసుబ్రమణ్యం, పశ్చిమబెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తులుగా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వన దుర్గమ్మను దర్శించుకున్న దామోదర్ రాజనర్సింహ



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా లోమహాశివరాత్రి సందర్భంగా ఏడు–పాయల వనదుర్గమ్మ ఆలయంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక పూజలు చేసిమహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహపిసిసి ప్రధాన కార్యదర్శినర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఏడుపాయల వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదానం, తాగునీరు, మెడికల్ క్యాంప్, భద్రతా ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయ–ణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని అతి పురాతన దేవాలయం శ్రీ కాశీనాథ్ మందిర్ లో కాశీ విశ్వేశ్వర స్వామిని బుధవారం దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి అనంతరం వారు స్వామివారికి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది ఈ శివరాత్రి సందర్భంగా ఖేడ్ నియోజకవర్గ ప్రజలపై ఆ స్వామివారి చల్లని చూపు ఉ



ండాలని స్వామి వారినీ వారు వేడుకున్నారు అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులను సన్మానించి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజ రెడ్డి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు వివేకానంద హనుమాండ్లు సంగమేశ్వర్ సెట్, కాశీనాథ్ సేట్,మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజల సహకారం అభినందనీయం

- కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ నాయకుడు గోవర్ధన్‌గౌడ్ సహకారంతో 4 సిసి కెమెరాల ఏర్పాటు
- సిసి కెమెరాలను ప్రారంభించి గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించిన కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): శాంతిభ్రదల పరిరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖకు ప్రజలందరి సహకారం అభినంధణీయమని కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు అన్నారు. దొంగతనాల నివారణ, ప్రజా ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసులు అహర్నిషలు చేస్తున్న కృషి చేస్తూ ప్రధాన కూడళ్ళు, దేవాలయాలు, షాపులు, వర్తక, వాణిజ్యకేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్న పోలీసుశాఖ పిలుపుకు స్పందించి సిసి కెమెరాల ఏర్పాటుకు పలువురు నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రజలు సహకారం అందించడం ప్రశంసణీయమని ఆయన పేర్కొన్నారు. కొత్తూర్ మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాండగూడెం గోవర్ధన్‌గౌడ్ ఆర్థిక సహకారంతో స్థానిక శివాలయంలో ఏర్పాటుచేసిన 4 సిసి కెమెరాల ప్రారంభ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొత్తూర్ ఎస్.ఐ, పోలీసులతో కలిసి సి.ఐ నర్సింహ్మారావు ముఖ్య అతిధిగా హాజరై సిసి కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌గౌడ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని మిగతా గ్రామాలలో కూడ ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ, పోలీసు ఉద్యోగులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ★జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ అందజేసిన...అందెల

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల, ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాదర్గుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ హాజరై, బిజెపి శ్రేణులు అందరికీ చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను అందెల శ్రీరాములు చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతీ శిశుమందిర్లలో గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్ ల చెక్కులను అందించారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని అన్నారు. అలాగే తాము చదువుకున్న పాఠశాలకు రానున్న రోజులలో ఏదో ఒకరకంగా సేవలు అందించాలని కోరారు. జస్టిస్



కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నారని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తిని ఆ భగవంతుడు వారికి ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు డైరెక్టర్ పెత్తుల పుల్లారెడ్డి ,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు రామిరెడ్డి, కొంతం ప్రకాశ్ రెడ్డి ,రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ యాదవ్, భారతీయ జనతా యువమోర్చా నాయకులు ప్రవీణ్ గౌడ్, సతీష్ ,నంద ,ఆడికే రవితేజ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గరాములు
- సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్
- రాచకొండ హజ్రత్ గాలిఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం రాచకొండలోని హజ్రత్ గాలిఫ్ దర్గాలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కావలి బుగ్గరాములు, సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి ఇవ్వాలన్నారు. మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం మల్‌రెడ్డికి ఉందన్నారు. కావునా ఎమ్మెల్యే మల్‌రెడ్డికి మంత్రి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావుల బాషా, ఎండీ రహీం షరీఫ్, బైకని నరేందర్ యాదవ్, ఎండీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మహాశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## ★ మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ శివాలయంలో బడంగ్పేట్ కాశిబుగ్గ దేవాలయంలో శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తో పాటు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. మహాశివరాత్రి పర్వదినాన కాశిబుగ్గ శివాలయంలోవారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ మాట్లాడుతూ... ఆ శివుని అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, సామిడి గోపాల్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, వివిధ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ కాలనీలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 26):శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు. హరి నామ స్మరణతో శంభో శివ శంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు. ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి, రాత్రి 8 గంటలకు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు. రాత్రి 10 గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి పూజలు

## ★ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 26): మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయాన్ని బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్,మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, ఆలయకమిటి సభ్యులు బత్తుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి గర్భగుడిలో శివలింగాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయకమిటి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయకమిటి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుడికి అభిషేకం నిర్వహించిన బాలాపూర్ ఇన్ స్పెక్టర్ సుధాకర్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 26): శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట వెంకటాపురం గ్రామ సరి హద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామి కి బుధవారం బాలాపూర్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ శ్రీనివాస్,ఎస్ ఐ జానీ భాష, ఆలయ కమిటీ అధ్యక్షులు సిలివేరి సాంబశివ, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ సివి రామన్ ఎక్సెలెన్స్ అవార్డుకు ఎంపికైన ఉస్మానియా వీసి ప్రొఫెసర్ కుమార్ మొలుగారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. కుమార్ మొలుగరం ఈ ఏడాది సర్ సివి రామన్ ఎక్సెలెన్సీ అవార్డు – 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధాలు పురం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈనెల 28, శుక్రవారం ఈ అవార్డును ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ప్రొ. కుమార్ మొలుగూరమ్, వైస్–ఛాన్సలర్, సివిల్ ఇంజనీరింగ్‌లో అత్యంత గౌరవనీయమైన విద్యావేత్త మరియు పరిశోధకుడు, అతని వృత్తి జీవితం 29 సంవత్సరాలకు పైగా విస్తరించి ఉందన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి. విశ్వవిద్యాలయం నుండి మాస్టర్స్ డిగ్రీ మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బొంబాయి నుండి డాక్టరేట్ పొందినట్లు తెలిపారు. ప్రస్తుతం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ సీనియర్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడని చెప్పారు. అంతర్జాతీయ మరియు జాతీయ జర్నల్‌లు మరియు కాన్ఫరెన్స్‌లలో ప్రచురించబడిన 100 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలను సైతం రచించారనీ అన్నారు. 90 కంటే ఎక్కువ ఎం ఇ డిజర్టేషన్‌లు మరియు అనేక పీహెచ్డీ థీసిస్‌లకు పర్యవేక్షణ వహించినట్లు తెలిపారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి "ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు", ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా మరియు తెలంగాణ ప్రభుత్వం నుండి "ఇయర్ ఆఫ్ 2018 ఇంజనీర్" అవార్డు మరియు 2019లో స్మార్ట్ ఇన్‌ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు గుర్తు చేశారు. 2019 మరియు 2020 సంవత్సరాలకు టి ఎస్ – పి జి సెట్ కన్వీనర్, ఓయూ లో అదనపు పరీక్షల నియంత్రణ అధికారి, సివిల్ ఇంజనీరింగ్‌లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ మరియు ఓయూ సి ఇ లో మూల్యాంకనం మరియు మౌలిక సదుపాయాల డైరెక్టర్, ఓయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి, వైస్–ప్రిన్సిపాల్, యు సి ఇ , ఓ యు మరియు అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ వంటి అనేక ముఖ్యమైన పరిపాలనా పాత్రలను నిర్వహించారు. విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలతో పాటు ప్రక్రియలను ఆధునీకరించడానికి పరీక్షల విభాగంలో అనేక డిజిటల్ సంస్కరణలను ప్రారంభించాడు. 2018 నుండి 2021 వరకు ప్రతిష్టాత్మక యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్‌గా పని చేసినట్లు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం శతాబ్ది వారసత్వానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా తెలంగాణ ప్రభుత్వం అతన్ని నియమించింది.

అతను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, రవాణా ఇంజనీరింగ్ కార్యక్రమాన్ని స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు.ప్రొ. కుమార్ యొక్క అంతర్జాతీయ అనుభవంలో వివిధ ప్రపంచ నగరాల్లో (20 నగరాలు మరియు 15 దేశాలు) పరిశోధనను సమర్పించడం మరియు అనేక జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ముఖ్యోపన్యాసాలు మరియు సెషన్ చైర్‌లను అందించడం జరిగాయన్నారు . అతను 2022 నుండి 2024 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ ఫ్యాకల్టీ డీన్‌గా అత్యున్నత విద్యా స్థానాన్ని కూడా కలిగి ఉన్నాడన్నారు. 2024 అక్టోబర్ 19న ఉస్మానియా విశ్వవిద్యాలయం 26వ వైస్–ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రాబోయే సంవత్సరాల్లో తన మాతృసంస్థను కీర్తి శిఖరాలకు తీసుకెళ్లడానికి ఆయనకు లోతైన నిబద్ధత ఉన్న వ్యక్తిగా ఆయనను కొనియాడారు.

# రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్‌గా డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలం ఐదేళ్లు పొడిగింపు



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేళ్లు పొడిగించింది. దీంతో 2030 జనవరి వరకు ఈ పదవిలో ఉండనున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ – కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు – మహిళా వ్యాపారవేత్తలకు వినూత్న వేదిక




బంజారాహిల్స్,మేజర్ న్యూస్ :హైదరాబాద్ గచ్చిబౌలిలో ఫిబ్రవరి 28 నుండి మార్చి 1 వరకు ఉమెన్ ఇంటర్నేషనల్ సమిట్ ఆన్ ఎంట్రప్రెన్యూర్షిప్ (WISE) 2025 ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (COWE) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించనున్నారు. ఈవెంట్‌లో బీ2బీ ఎక్స్‌పో, ప్యానెల్ చర్చలు, నెట్‌వర్కింగ్ సెషన్లు ఉంటాయి. %మీవీజు% మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు గ్లోబల్ మార్కెట్‌లో కొత్త అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. నౌకాదళం, రైల్వేలు, అపోలో హాస్పిటల్స్, ఎన్ఎండీసీ వంటి 40కి పైగా కార్పొరేట్ కంపెనీల ప్రొక్యూర్మెంట్ టీమ్స్ ఇందులో పాల్గొననున్నాయి. ఈ సదస్సులో ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ, క్రాస్–బోర్డర్ కోలాబరేషన్ అంశాలపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. 108 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు 'శక్తి' అవార్డులు అందజేయనున్నారు. సంస్థాపక డైరెక్టర్ శైలజా రెడ్డి మాట్లాడుతూ, ఇది మహిళా వ్యాపారవేత్తలకు నెట్‌వర్కింగ్, వ్యాపార విస్తరణ కోసం ఒక గొప్ప వేదిక అవుతుందన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌కు 10కోట్ల విరాళాం






జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ క్యాన్సర్ పై పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తమ పరిశోధన విభాగమైన ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్‌ను భారీ ఎత్తున విస్తరిస్తూ అత్యాధునిక పరిశోధనా పరికరాలను సమకూర్చుకోవాలని నిర్ణయించింది. ఇలా పరిశోధనలకు పెద్ద పీట వేయాలని నిర్ణయించిన సంస్థ నిర్ణయానికి ఊతమిస్తూ డా. రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణి ప్రసాద్ దంపతులు 10 కోట్ల రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ నిధులతో హాస్పిటల్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశోధనా విభాగాన్ని అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరములు కొనుగోలు, పరిశోధనల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, పరిశోధనలను చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సరికొత్త పరిశోధనాశాలను కళ్యాణి ప్రసాద్ పరిశోధనాలయంగా పేరు పెట్టనున్నారు. దాతలకు స్వాగతం పలుకుతూ డా. కె కృష్ణయ్య, సీఈఓ , మాట్లాడుతూ హాస్పిటల్ చేస్తున్న సేవలను, 25 సంవత్సరములుగా సాగుతున్న సంస్థ ప్రయాణాన్ని వివరించారు. అలానే చికిత్స తో పాటూ పరిశోధనలకు మొదటి నుండి హాస్పిటల్ పెద్ద పీట వేస్తోందని అయితే నిధుల కొరత కారణంగా కొంత ఆలస్యమైనా ప్రస్థుతం దాతల ద్వారా అందిన సహాయంతో దీనిని వేగవంతం చేస్తామని అన్నారు. అనంతరం నందమూరి బాలకృష్ణ, ఛైర్మన్, మాట్లాడుతూ ముందుగా సభికులకు, రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థను స్థాపించే సమయంలో పేదలకు అందుబాటైన ధరలలో ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందించాలనేది మొదటి లక్ష్యమైతే క్యాన్సర్ పై పరిశోధనలు చేయడం ద్వారా వ్యాధిని నిరోధించడంతో పాటూ భారత దేశ అవసరాలకు అనుగుణంగా వ్యాధి కారకాలపై పరిశోధనలు చేయాలనేది మరో లక్ష్యంగా చేర్చడం జరిగిందని చెప్పారు. సాధారణంగా రోగులు లేదా చిన్న పిల్లల చికిత్స కోసం విరాళాలు అందిస్తుంటారని అయితే డా. ప్రసాద్ గారు సైన్స్య పరిశోధనలకు విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. శివరాత్రి పర్వదినాన ఇంతటి మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టడం శుబదాయకమన్నరు. కళ్యాణి ప్రసాద్ క్యాన్సర్ పై పోరాడి విజయాన్ని సాధించిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించారు. ఇలా అందించిన విరాళంలో ప్రతి పైసాను సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రాఘవేంద్ర ప్రసాద్ ను ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చి ఫౌండేషన్ లో బోర్డు మెంబర్ గా చేరాలని అహ్వానించారు. డా. ప్రసాద్ దంపతులు అందించిన విరాళం భవిష్యత్తులో సైన్సు పరిశోధన కోసం విరాళాలు అందించేందుకు మరింత మంది దాతలకు స్ఫూర్తినిస్తున్నందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# గీతంలో అనువాదంపై జాతీయ కార్యశాల

**వక్తలుగా ప్రముఖ విద్యా సంస్థల ప్రొఫెసర్స్,సదస్యులుగా పాల్గొంటున్న ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు**





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని ఆంగ్ల, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'అనువాదం: చరిత్ర, తేడాలు, పునరుద్ధరణలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ వర్క్ షాపును డైరెక్టర్ ప్రొఫెసర్ సన్నీ జోస్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సదస్యులకు సూచించారు.

ఈ రంగంలోని ప్రముఖ పండితులు, నిపుణులను ఒకచోట చేర్చిన ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి విశిష్ట పూర్వ ప్రొఫెసర్లు అల్లాడి ఉమా, ఎం.శ్రీధర్‌బీ మధురై కామరాజ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ జె.బాలసుబ్రమణ్యంబీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ, స్వతంత్ర స్కాలర్. అనువాదకురాలు, కార్యకర్త వి.గీత వంటి గౌరవనీయమైన వ్యక్తులు ప్రధాన వక్తలుగా పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఉమా, ప్రొఫెసర్ శ్రీధర్ 'అనువాదం, చర్చలు, సమస్యలు, సవాళ్లు', 'అనువాద సాధనలో గుర్తింపులు, తేడాలు, మార్జినాలిటీలు' అనే అంశాలపై ఆలోచింపజేసే ఉపన్యాసాలు ఇచ్చారు. 'తమిళ కుల వ్యతిరేక రచన: ఆలోచనలు, అనువాద నెట్ వర్క్' అనే సెషన్లో డాక్టర్ బాలసుబ్రమణ్యం భాష, సామాజిక న్యాయం యొక్క ఖండనలను వివరించారు.

'స్త్రీవాద అభ్యాసంగా అనువాదం: పదాలు, వ్యక్తీకరణలతో పోరాటాలను లెక్కించడం', 'ఆంగ్లంలోకి పాఠాలను అందించడం: గమనికలు, వ్యాఖ్యానాలకు మించి ఎంత సందర్భం అవసరం?' అనే అంశాలను వి.గీత విపులీకరించారు. 'భాష, ఆపదలు', 'మౌఖికం, మార్జినాలిటీ, ఉనికిలో లేని ఆర్కైవ్' అనే అంశాలపై ప్రొఫెసర్ సిప్రా ముఖర్జీ ప్రసంగించడంతో పాటు కీలకమైన భాషాపరమైన ఆందోళనలను ప్రస్తావిస్తారు.ఢాక్టర్ జోజ్ ధేల్ రాహుల్ హిరామన్, డాక్టర్ సుష్మితా పరీక్, డాక్టర్ ప్రతిమ్ దాస్ ఈ వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఆంగ్ల, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్, విశిష్ట అతిథులను హృదయపూర్వకంగా స్వాగతించి, కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, లక్ష్యాలను వివరించారు.గొప్ప చర్చలు, మేధోపరమైన కార్యకలాపాలతో, సాంస్కృతిక కథనాలు, చరిత్రలను రూపొందించడంలో అనువాద పాత్రపై అర్థవంతమైన సంభాషణను పెంపొందిస్తోన్న ఈ కార్యశాలలో హైదరాబాద్, ఢిల్లీ,మద్రాసు, పాండిచ్చేరి, కలకత్తా విశ్వవిద్యాలయాలతో పాటు ఇఫ్లూ, ఐఐటీ మద్రాసు వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి దాదాపు 38 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఇది విజయవంతంగా ముగిశాక, ఇందులో పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలను ప్రధానం చేస్తారు.

# ఆది దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా కార్పొరేటర్ దంపతులు గడ్డం మహాలక్ష్మి గౌడ్ జి రామన్ గౌడ్ లు హిమాయత్ నగర్ డివిజన్లోని అన్ని శివాలయాలను దర్శించుకున్నారు. శివనామ స్మరణ చేస్తూ భక్తులతో కలిసి శివుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విటల్వాడీలోని శివాలయంలో భక్తులకు ఫలహారం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కోటి సూర్యుల శక్తి సమానుడు ముక్కంటి అన్నారు. ఆది దేవుడు శివుని ఆశీస్సులు డివిజన్ ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరమేశ్వర్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, రమేష్, జైస్వాల్ ,సందీప్ ,హితేష్ తదితరులు పాల్గొన్నారు.

